https://teluguislam.net



# నిష్కల్మషమైన హృదయం

నిష్కల్మషమైన హృదయం అంటే? మనిషి తన మనస్సాక్షిగా అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించుటకై మనసును లగ్నం చేసుకోవడం. మరియు మనసును ప్రతి విధమైన బహుదైవరాధనకు, అధర్మ కార్యాలకు దూరంగా ఉంచడాన్ని నిష్కల్మషమైన మనుసు అంటారు.

అల్లాహ్ ఇలా తెలియజేశాడు: ''ఆ రోజు సిరిసంపదలుగానీ, సంతానంగానీ దేనికీ పనికిరావు. నిష్కల్మషమైన మనసుతో అల్లాహ్ సన్నిధిలోకి వచ్చినవాడు మాత్రమే (ఆనాడు మోక్షం పొందుతాడు).[1]

మరియు అల్లాహ్ ఇలా తెలియజేశాడు:''వారు అల్లాహ్‌నే ఆరాధించాలని, పూర్తి ఏకాగ్రతతో తమ ధర్మాన్ని కేవలం ఆయన కొరకే ప్రత్యేకించుకోవాలని, వారికి అదేశించడం జరిగింది....''[2]

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేశారు: ''అల్లాహ్ మీ శరీరాలను, మీ ముఖాలను చూడడు. ఆయన మీ హృదయాలను, ఆచరణలను మాత్రమే చూస్తాడు.''[3]

మరియు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేశారు: ''జాగ్రత్త! మానవ శరీరంలో ఒక మాంసపు ముద్ద ఉంది. అది బాగుంటే మొత్తం శరీరం బాగుంటుంది. ఒకవేళ అది పాడయితే మొత్తం మానవ శరీరమే పాడయిపోతుంది. బాగా గుర్తుంచుకోండి! ఆ మాంసపు ముద్దే మానవ హృదయం'' (బుఖారీ:50, ముస్లిం: 2996).

---

[1] (సూరతుష్ షుఅరా:88–89).

[2] (సూరతుల్ బయ్యినహ్:5).

[3] (ముస్లిం:4651).

https://teluguislam.net



ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేశారు: ‘‘ఆచరణలు సంకల్పాలపై ఆధారపడి ఉంటాయి. ప్రతి ఒక్కరికీ అతని మనసులోని ఉద్దేశ్యానికి అనుగుణంగా ప్రతిఫలం దొరుకుతుంది.

అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త కోసం వలస పోయిన వ్యక్తి ప్రస్థానం నిజంగానే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త కోసం చేసిన ప్రస్థానంగా పరిగణించబడుతుంది.

ఎవడైతే ప్రాపంచిక ప్రయోజనం పొందాలనే ఉద్ధేశంతో లేక ఏ స్త్రీనైన వివాహమాడాలనే సంకల్పంతో వలసపోతారో అతడు కోరుకున్నవాటి కోసం వలసపోయినట్లుగా భావించడం జరుగుతుంది.’’ [1]

ఒకసారి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారిని ఇలా ప్రశ్నించడం జరిగింది:

**ఒకడు,** శక్తిసామర్థ్యాలను ప్రదర్శింటానికి పోరాడుతున్నాడు.

**మరొకడు,** వంశప్రతిష్టను చాటుకోవడానికి పోరాడుతున్నాడు.

**ఇంకొకడు,** పరుల మెప్పు పొందడానికి పోరాడుతున్నాడు.

అయితే ఈ ముగ్గురిలో ఎవరు దైవమార్గంలో పోరాడుతున్నట్లు? అని అడిగారు.

అందుకాయన: ‘‘దైవవాక్కు (దైవధర్మం) ఉన్నతి కోసం పోరాడినవాడు అల్లాహ్ మార్గంలో పోరాడినట్లు’’ అని సమాధానమిచ్చారు. [2]

హజ్రత్ అబూబకర్ బిన్ హారిస్ సఖఫి (రజియల్లాహు అన్హు) కథనం ప్రకారం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం): ‘‘ఇద్దరు ముస్లిములు

---

[1] (బుఖారీ:1, ముస్లిం:3530).

[2] (బుఖారీ, 6904, ముస్లిం: 3525).

https://teluguislam.net



తమతమ ఖడ్గాలతో పరస్పరం దాడికి దిగితే హంతకుడు, హతుడు ఇద్దరూ నరకానికి పోతారు'' అని చెప్పారు.

**నేను: దైవ ప్రవక్తా!** ''హంతకుని మాట సరేగానీ హతుడేం పాపం చేసాడని నరకానికి వెళతాడు'' అని సందేహపడ్డాను. **అందుకాయన:** ''అతనూ తన ప్రత్యర్థిని చంపాలన్న కసితోనే ఉన్నాడు కదా!'' అని బదులిచ్చారు.[1]

**సయీద్ బిన్ ఇస్మాయీల్** (రహ్మతుల్లాహి అలైహి) గారు ఇలా తెలియజేశారు: నాలుగు గుణాలు కలిగి ఉన్న వ్యక్తి మనసు కుదుట పడినట్లు.

**ఒకటి;** అల్లాహ్ ముందు అణిగి ఉండాలి.

**రెండు;** అల్లాహ్ ముందు తన అశక్తతను వ్యక్తపరచాలి.

**మూడు;** అల్లాహ్‌కే భయపడాలి.

**నాలుగు;** అల్లాహ్‌పై ఆశలు ఉంచుకోవాలి.[2]

**షేఖుల్ ఇస్లాం ఇమామ్ ఇబ్ను తైమియా** (రహ్మతుల్లాహి అలైహి) గారు ఇలా తెలియజేశారు: ''వినండి! హృదయానికి అల్లాహ్ కోసం మూడు కదలికలు (గుణాలు) ఉన్నాయి: ప్రేమ, భయం మరియు ఆశలు. **దానిలో మెరుగైనది ప్రేమ.**

ఎందుకంటే? ఆ గుణమే మనకు కావలసినది. ఆ ప్రేమనే మనం ఇహలోకంలోను మరియు పరలోకంలోను అల్లాహ్‌తో కోరుకుంటాము.

కాని భయం అలా కాదు. ఎందుకంటే? అది పరలోకంలో ఉండదు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేశాడు: ''వినండి! అల్లాహ్ స్నేహితులకు

---

[1] (బుఖారీ: 6367, ముస్లిం:5139).

[2] (హుల్‌యతుల్ అవలియా: 10/244).

https://teluguislam.net



భయముగాని, దుఃఖంగానీ ఉండదు–వారు విశ్వసించినవారై (చెడుల విషయంలో) అల్లాహ్‌కు భయపడేవారై ఉంటారు. – ప్రాపంచిక జీవితంలోనూ, పరలోకంలోనూ వారికి శుభవార్త కలదు. అల్లాహ్ వాక్కుల్లో మార్పు ఉండదు ఇదే గొప్ప విజయం.''[1]

మరియు అల్లాహ్ ఇలా తెలియజేశాడు: ''కరుణామయుణ్ణి చూడకుండానే అతనికి భయపడుతూ (అల్లాహ్ వైపు) మరలే హృదయాన్ని తీసుకువచ్చినవారికి ఇది ప్రత్యేకించబడింది. – మీరు ఈ స్వర్గంలో ప్రశాంతంగా, సురక్షితంగా, ప్రవేశించండి. ఇది నిత్యం నిలిచి ఉండే దినం. అక్కడ వారు కోరుకున్నదల్లా లభిస్తుంది. (పైగా) మా దగ్గర మరెంతో ఉన్నది.'' [2]

---

[1] (సూరతు యూనుస్:62–64).

[2] (సూరతుల్ ఖాఫ్: 33–35).